సీనియర్ పాత్రికేయుడు సూర్య రిపోర్టర్‌కి ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఎటపాక : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీనియర్ పాత్రికేయులు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు తండ్రి గారు గురువారం స్వర్గస్తులైనారు. సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు మిత్రుడు రాచురి చంద్ర శేఖర్ ద్వారా విషయం తెలుసుకొని ,ఆయన స్థితి గతులు తెలుసుకొని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆదివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఎటపాక సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్ భరోసా ఇవ్వడం జరిగింది. ఆయనకు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తొలగించబడిన ఆలయ నిర్మాణానికి తొందరగా స్థలం కేటాయించండి

అల్లూరి జిల్లా కలెక్టర్‌ను కోరిన చింతపల్లి విశ్వబ్రాహ్మణుల సంఘ సభ్యులు

విశాలాంధ్ర - చింతపల్లి : జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా తొలగించబడిన శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి తొందరగా స్థలం కేటాయించాలని విశ్వబ్రాహ్మణుల సంఘం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను శుక్రవారం పాడేరులో స్పందన కార్యక్రమంలో వినతిపూర్వకంగా కోరింది. స్పందించిన కలెక్టర్ స్థానిక మండల రెవెన్యూ అధికారికి ఆ విషయమై ఆలయ నిర్మాణానికి త్వరగా స్థలం కేటాయించాలని సూచించారని విశ్వబ్రాహ్మణుల సంఘ సభ్యుడు లక్కోజు నాగభూషణం అన్నారు. మండలం కేంద్రంలో హనుమాన్ కూడలి సమీపంలో కొలువై ఉన్న శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించవలసి వచ్చినందున ఆ ఆలయాన్ని మరో చోట పునర్ నిర్మించేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులమంతా శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను పాడేరులో స్పందన (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా కలవడం జరిగిందని, మండల కేంద్రంలోని హనుమాన్ కూడలి వద్ద ఎన్నో ఏళ్లుగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మం గారి ఆలయం కొలువై ఉంది. ప్రతి వారం ధూప దీప నైవేద్యాలతో, ప్రతి ఏటా అన్న సమారాధనలతో అలరారే ఈ ఆలయం ఎన్ హెచ్ అథారిటీ వారు నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించవలసి రావడంతో ఆ ఆలయాన్ని మరోచోట నిర్మించేందుకు పాడేరు జిల్లా కలెక్టర్ ను విశ్వబ్రాహ్మణులంతా కలసి ఆలయం నిర్మాణం కొరకు స్థలం కేటాయించవలసిందిగా వినతి పూర్వకముగా కోరినందున స్పందించిన కలెక్టర్ మా యొక్క మనవిని మన్నించి చింతపల్లి తహసిల్దార్ రామకృష్ణ వారికి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా లెటర్ ద్వారా పంపించడం జరిగిందని, సదరు తహసిల్దార్ రామకృష్ణ విషయం పరిగణంలోకి తీసుకొని తగు న్యాయం చేస్తానని మాట ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు వి సత్తిబాబు, ఆర్ఎంపీ వైద్యులు సత్యనారాయణ, పి.శివ, నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

సోకులేరు రోడ్‌పై వండ్రు మట్టిని తొలగించిన జమాల్ ఖాన్

విశాలాంధ్ర - చింతూరు : ఇటీవల సంభవించిన వరదలకు చింతూరు నుండి విఆర్ పురం వెళ్లే రహదారిలో సోకులేరు వద్ద సుమారు 6 అడుగుల మేర ఇసుక రోడ్డు పై మేట వేసింది. దీంతో రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది పెద్ద సమస్యగా ఉండటంతో కొడేరు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రోడ్డు పై ఉన్న ఇసుక తీసి వేసి రవాణా కల్పించాలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ విన్నవించారు. వెంటనే ఆయన స్పందించి తన జేసిబిని సోకులేరు వద్దకు పంపి మట్టిని తొలగించారు. మట్టిని తొలగించేందుకు జెసిబిని పంపి మట్టిని తొలగించేందుకు కృషి చేసిన జామాల్ ఖాన్ ను గ్రామ ప్రజలు ప్రశంసించారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన సర్పంచ్ సరోజినీ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీలో. రేఖపల్లి లోని గ్రామంనకు ఐదు లక్షలు మంజూరు అవటంతో సిసి రోడ్డు 104 మీటర్లు మేర పనులు ఆదివారం ప్రారంభించారు . సర్పంచ్ పూనం సరోజిని తో పాటు సిపిఎం బృందం సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదని రోడ్లన్నీ గోతులతో దారుణంగా ఉన్నాయని ఈ రోడ్డుపైన ప్రజలు రోడ్ల సౌకర్యాలు సరిగ్గా లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని రోడ్లపై నడవాలంటే చాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉందని వర్షం పడితే బురదమయంగా మారుతున్నందున వాహనాలు ప్రజలు నడవలేక నానా ఇబ్బందులు పడుతున్నందున కొన్ని రహదారులు బాగాలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు మంజూరు చేపించామని గ్రామ ప్రజలకు వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఈ సిమెంట్ రోడ్డు వేస్తున్నామని సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి నాణ్యతతో నిర్మించాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ, మండల నాయకులు పంకు, సత్తిబాబు, , సిరప్ తాత బాబు రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బండ్రైవ్ కాలువ వరద ఉధృతి

వారపు సంతల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు

విశాలాంధ్ర - చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పొంగి పొర్లిన కాలువలు క్రమేపీ వరద ఉధృతి తగ్గుముఖం పడుతున్నాయి. మండలంలోనీ మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయతీ లోని బండ్రైవ్ కాలువ ప్రవాహం కొంతమేర తగ్గుతున్న ప్పటికీ, ఆదివారం కోరుకొండ వారపు సొంత కు వచ్చేందుకు సంతలో సరుకులు కొనుక్కుని ఇంటికి వెళ్లేందుకు గిరిజనులు అష్ట కష్టాలు పడ్డారు. ద్విచక్ర వాహనదారులు సైతం ఇబ్బంది పడ్డారు. తరాలు మారుతున్నా, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది అధికారులు మారినప్పటికీ బలపం పంచాయతీలోని బండ్రైవ్ కాలువ పై వంతెన నిర్మాణం మాత్రం కలగానే మిగిలింది. 33 గ్రామాలు గల బలపం పంచాయితీలో అనేక గ్రామాలు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. సరైన రహదారులు లేక, వర్షాకాలంలో ఉధృతిగా ప్రవహించే కాలువలు ఉన్న చోట కూడా వంతెనల నిర్మాణం లేకపోవడంతో వర్షాల సమయంలో ఈ ప్రాంత ప్రజలు కాలువలు దాటలేక నిత్యవసర వస్తువులకు, అత్యవసర సేవలకు దూరంగా ఉండవలసిన పరిస్థితులు ఉన్నాయి. అల్పపీడన ప్రభావంతో గడచిన 20 రోజులకు పైగా మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగుల నేపథ్యంలో మారుమూల ప్రాంత గిరిజనులు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఈ క్రమంలో ఆదివారం తుఫాను ప్రభావం తగ్గి ఎండ కాయడంతో మారుమూల ప్రాంతం గిరిజనులు బలపం కోరుకొండ వారపు సంతకు అధిక సంఖ్యలో వచ్చారు. వారిలో చాలామంది పలు రుగ్మతలతో ఆసుపత్రులకు, ఎక్కువమంది నిత్యవసర సరుకుల కొనుగోలుకు క్యూ కట్టారు. ఈ క్రమంలో బండ్రైవ్ కాలువ దాటేందుకు గిరిజనులు సాహసాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు సైతం వాహనాలను తోటి గ్రామస్తుల సహాయంతో కాలువ దాటించవలసిన పరిస్థితులు కనిపించాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలకు లింకు రహదారులు, అవసరమైన చోట వంతెనలు నిర్మించాలని ఈ ప్రాంతాలు కోరుతున్నారు.

మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలం లోని చింతరేగుపల్లి గ్రామంలో వరద బాధితులకు సుమారు 2000 మం దికి అన్నదాన కార్యక్రమం పరిమి శ్రీలక్ష్మి గోపాల కృష్ణ నాయుడు దంపతులు చత్తీస్గడ్ రాష్ట్రం కుంట గ్రామం వాస్తవ్యులు సమరసత సేవా ఫౌం డేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ సవలం రాజేంద్రప్రసాద్ ధర్మ ప్రచార ముత్యాల శ్రీరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

విశాలాంధ్ర - హుకుంపేట : ద్వీచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనిని సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గడుగుపల్లి గ్రామం వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు గాయాలై య్యాయి. కడపకు చెందిన చమర్తి ఉపేంద్రవర్మ (44) అరకు అందాలు చూసి కెమెరాలో బంధించాలని వచ్చారు. అరకు అందాలు చూసి పాడేరు వస్తుండగా హుకుంపేట మండల కేంద్రం నుంచి పాతుకోట పంచాయతీ పనసపుట్టు గ్రామానికి చెందిన చందు తమగ్రామానికి వెళ్తుండగా రెండు. ద్విచక్రవాహనం ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఉపేంద్ర సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మరో ఇద్దరుకి గాయాలు కావటంతో స్థానికులు పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈవిషయం తెలుసు కొన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృత దేహాన్ని పాడేరు ఆసుపత్రికి తరలించారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని

పురందరేశ్వరికి బీజేపీ నాయకులు వినతి

విశాలాంధ్ర - చింతూరు : పోలవరం నిర్వాసితుల సమస్యలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురం దేశ్వరిని కలిసి సమస్యలను పరిష్కారం కోరుతూ బిజెపి విలీన మండలాల నాయకులు వినతి పత్రం ఇచ్చారు. రాజమండ్రి ఎంపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరిని రాజ మండ్రిలోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి పోలవరం ముంపు ప్రాంతాల సమస్యలను తెలియ పరిచి కేంద్ర బడ్జెట్ లో పోలవరం కోసం కేటాయించిన 12 వేల కోట్ల రూపాయల లో నిర్వాసితులకు అధిక భాగం ఆర్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కోసం ఖర్చు చేయాలని కోరుతూ వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా బిజెపి ముంపు మండలాల నాయకులను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని గోదావరి వరదలు వచ్చిన ఆ ప్రాంత ప్రజల యొక్క సమస్యలను ముఖ్యమంత్రి మరియు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెలుపుతానని అందరికీ నష్టపరిహారం భూములకు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావసం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వరద బాధితుల సమస్యలు కూడా పురంధరేశ్వరి అడిగి తెలుసు కున్నారు. త్వరలోనే బిజెపి రాష్ట్ర నాయకులు, కూటమి ప్రతినిధులతో ముంపు మండలాలు పర్యటించేందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు జిల్లా పార్టీ కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నోముల రామారావు, బుల్లి కొండలరావు దొర, బొజ్జి రెడ్డి స్వప్న కుమారి పాల్గొన్నారు.

ఘనంగా మాజీమంత్రి శత్రుచర్ల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : రాష్ట్ర మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు 77వ పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగృహం చినమేరంగిలో ఘనంగా జరిగాయి. కురుపాం, బొబ్బిలి,పార్వతీపురం శాసన సభ్యులైనా తోయక జగదీశ్వరి, బేబీనాయన, బోనెల విజయ్ చంద్రలు ఆయనకు మిఠాయిలుతినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు తెచ్చిన భారీకేకును విజయరామరాజు, ఆయనసతీమణి శశికళాదేవి కలసి కట్ చేసి ఎమ్మెల్యేలకు,నాయకులకు తినిపించారు. అతని రాజకీయచరిత్రలో జరిగిన ముఖ్య సంఘటనలను వారితో కలిసి గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమానికి కురుపాం నియోజకవర్గంలోని ఐదుమండలాల కార్యకర్తలు, నాయకులతో పాటు బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల నాయకులు అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దత్తి లక్ష్మణ రావు, డొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్ కుమార్, మూడడ్ల సత్యం నాయుడు, దాసరి రామారావు మాస్టారు, వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు పల్లి రాజేశ్వరి,గురాన శ్రీరామమూర్తినాయుడు, రేవల్ల సీతారాం నాయుడు, రేవల్ల రామమూర్తి నాయుడు, బలిమి వెంకటరమణ, మజ్జి రాజా రమేష్, మజ్జి కృష్ణమోహన్ వెంకటేష్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తెలుగుదేశం, జనసేననాయకులు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

త్వరలో ట్రైకార్ రుణాలు మంజూరుకు చర్యలు

విశాలాంధ్ర - సాలూరు : గిరిజనులకు త్వరలో ట్రైకార్ రుణాలు మంజూరుకు చర్యలు చేపడతామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సాలూరులో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. గిరిజన సాంప్రదాయ బద్ధంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు గిరిజన విద్యార్థులతో కలసి నృత్యం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా అభ్యున్నతి సాధించాలన్నారు. స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు త్వరలో ట్రైకార్ రుణాలు మంజూరుకు చర్యలు చేపడతామని చెప్పారు. అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని ఆమె అన్నారు. విద్య, వైద్యం, తాగు నీరు, సాగు నీరు, రహదారుల కల్పనను ప్రాధాన్యతను ఇస్తామని ఆమె చెప్పారు. గిరిజన గ్రామాలకు రహదారులు లేక గర్భిణీలను డోలిలలో తీసుకు వచ్చే పరిస్థితి ఉందని, అటువంటి పరిస్థితులు దాపురించకుండా అన్ని గ్రామాలకు కనీసం ఫీడర్ అంబులెన్సులు వెళ్ళే విధంగా వచ్చే ఆదివాసీ దినోత్సవం నాటికి రహదారులు నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మక్కువ, సాలూరు, పాచిపెంట మండలాలకు 31 తాగునీటి పథకాలు రూ .3 కోట్లతో మంజూరు చేసామని, త్వరలో పనులు చేపడతామని ఆమె వివరించారు. మరో 70 గ్రామాలకు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సైతం ఆర్ ఓ ప్లాంట్లను పనిచేయించుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆమె చెప్పారు. గిరిజనులు ప్రతి అంశంలో అందెవేసిన చేయిగా తయారు కావాలని పిలుపునిచ్చారు. తెలివితేటలలో, ఆలోచనలలో ఎవరికీ తీసిపోమని, పట్టుదల శ్రమ ఉంటే సాధిస్తామని ప్రేరణ ఇచ్చారు. అనేక మంది గిరిజనులు ఉన్నత చదువులు, ఉద్యోగాలలో ఉన్నారని వారి స్ఫూర్తితో యువత ఆదర్శంగా తయారు కావాలని పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధికి మంత్రిగా తన వంతు సహాయం చేస్తానని ఆమె చెప్పారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో మంత్రి సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకర రావు, గిరిజన సంఘాల నాయకులు కోట్ల లక్ష్మణరావు, దొర లక్ష్మణ, వెటర్నరీ డాక్టర్ మంచాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాలనలో మహిళ పాత్ర పెరగాలి ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక సంస్థల పాలనలో మహిళ పాత్ర పెరగాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. సాయి ప్యాలస్ లో నియోజక వర్గంలోని మహిళతో ఎమ్మెల్యే విజయ్ చంద్ర సతీమణి అనూష ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ పాలనలో పేరు మహిళది పెత్తనం పురుషులు ది గా చాలా చోట్ల ఉందని దానిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. సంతకాలు పెట్టడానికి పరిమితం కాకుండా పాలనలోనూ సమస్యల పరిష్కారాల్లో మహిళలు ప్రత్యేక శ్రద్ధ చూపే ప్రజల మన్ననలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు రానున్న రోజుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు అని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పరిపాలనలోనూ తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని అన్నారు తన విజయంలో మహిళ పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు అనూష మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయంలో మహిళ పాత్ర కీలకమని అన్నారు ప్రతి విషయంలోనూ తన వెన్నంటే ఉంటూ విజయ చంద్ర గెలుపునకు మహిళలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో చౌడేశ్వరీదేవి పూజలు

విశాలాంధ్ర - పాలకొండ : దేవాంగ కులదైవం చౌడీశ్వరీ దేవి పుట్టినరోజు సందర్భంగా పాలకొండలో దేవాంగ కులస్తులు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. చౌడీశ్వరీ దేవి ప్రతిమను పట్టణంలోని దేవాంగల వీధి, భోనంవీధి, వెంకంపేట,వీవర్స్ కాలనీల్లో ఊరేగించారు. అనంతరం వీవర్స్ కాలనీలో అమ్మవారి ప్రతిమకు కుంకుమార్చనలు, అభిషేక పూజలను అర్చకులు దార్లపూడి లక్ష్మి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరము నారాయణి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపట్ల హర్షం

విశాలాంధ్ర - సీతానగరం : ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరణను సమర్ధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీతానగరంలో అధ్యక్షులు పులి డేవిడ్ మాదిగ, నాయకులు సవరపు రామారావు తదితరులు మాట్లాడుతూ 35ఏళ్లుగా చేస్తున్న పోరాటము ఫలితముగా నేడు సుప్రీంకోర్టు మాదిగలకు మద్దతుగా తీర్పుఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈతీర్పు వలన రిజర్వేషన్లు మాదిగలకు అన్ని రంగాల్లో అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని, ఉద్యోగాలలో రిజర్వేషన్ లు పెరగడం వలన మాదిగలు ఉద్యోగాలో పెరుగుతారని తెలిపారు. సుప్రీంకోర్టు రిజర్వేషన్లో ఏబిసిడిలుగా విభజించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కీలక పాత్ర పోషించాయన్నారు.

పెదభోగిలిలో చెత్తాచెదారాన్ని తొలగించిన సర్పంచ్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పెదబోగిల మేజర్ పంచాయతీలో కర్రోత వీధిలో పిచ్చి మొక్కలు, చెత్త, రోడ్డుకు ఇరుపక్కల ఉన్నందువలన బ్లేడ్ ట్రాక్టర్ తో సర్పంచ్ తేరేజమ్మ గరికయ్య, వార్డు మెంబర్ రామారావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ దగ్గ రుండి చేయించారు. బండి రేవు, నీలాంటి రేవులు గూడెంలో ఉన్నటువంటి రేవులను కూడా బాగు చేయించినట్లు తెలిపారు.

జల వనరుల సంరక్షణే ధ్యేయంగా పని చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జల వనరుల సంరక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్లి వెంకటరమణరావు అన్నారు. ఆదివారం పార్వతీపురం లోని శ్రీ సాయిరాం డిగ్రీ కళాశాలలో ఆ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు అధ్యక్షతన జిల్లా తొలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి మండల పకీరు నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలగ శంకరరావు, జిల్లా అధికార ప్రతినిధి సిగడం భాస్కరరావు తదితరుల సమక్షంలో పార్వతీపురం మన్యం జిల్లా, నియోజకవర్గ, మండల నూతన కమిటీల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సమితి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించి జిల్లాలో చెరువులు, గెడ్డలు, కాలువలను సంరక్షించాలని తీర్మానించారు. అంతరించిపోతున్న పశుపక్ష్యాదులు, అడుగంటిపోతున్న భూగర్భ జలాలు, గతి తప్పుతున్న ఋతుపవనాలు, మానవాళిని నాశనం చేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు తదితర వాటి గూర్చి ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లాలో ఆక్రమణలకు గురైన చెరువులను రక్షించేందుకు ప్రజా పోరుతో పాటు న్యాయపోరాటం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి ప్రతినిధులు పి.గౌరీ శంకర్రావు, నెల్లి లక్ష్మణ నాయుడు, ఏ. దుర్గాప్రసాద్, రేజేటి దయామణి, వండాన నేతాజీ, పల్లి సంతోష్, సారిక దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జేసీబీతో కాలువలో పిచ్చి మొక్కలు తొలగింపు

విశాలాంధ్ర - వీరఘట్టం : తోటపల్లి ప్రధాన ఎడమ కాలువ నుండి మొదటి కెనాల్, ద్వారా కొట్టు గుమ్మడ, గడగమ్మ, శివారు భూ ములకు సాగు నీరు రాక పోవడంతో ఆదివారం టీడిపి మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జెసిబి ద్వారా కాలువలో పిచ్చి మొక్కలు తొలగించారు.కడకల్లా గ్రామము నుండి నడిమి కెల్లా, విక్రంపురం, చిట్టిపూడి వలస నడుకూరు గ్రామం మీదుగా తమ గ్రామాలకు కాలువలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వలన సాగునీరు కిందకు రావటం లేదని ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని జెసిబి ద్వారా పిచ్చి మొక్కలు తొలగిస్తున్నట్లు ఉదయ భాస్కర్ తెలిపారు. గత నెల 13వ సాగునీరు విడుదల చేసినప్పటికీ ఇంతవరకు తమ గ్రామ భూములకు సాగునీరు చేరకపోవడంతో పిచ్చి మొక్కలు తొలగిస్తే కాస్తేనే నీరు వస్తాది ఆశతో పూడికలు తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాగునీరు రాకపోవడంతో ఈ ప్రాంతంలో ఎక్కడా వరి నాట్లు పడలేదు అవకాశం ఉన్నవారు బోర్ల సహాయంతో నాట్లు వేసి పరిస్థితి నెలకొంది.ప్రతి ఏటా సాగునీటి కోసం అవస్థలు తప్పటం లేదు.డొంక తీస్తే మొత్తం కదిలినట్లు కాలువలో పూడికలు తొలగిస్తే గాని సాగునీరు రావటం లేదని రైతుల వాపోతున్నారు.

జోరుగా మత్తు పదార్థాలు అమ్మకాలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : ఏజెన్సీలో విచ్చలవిడిగా ఖైని, గుట్కా అమ్మకాలు. మత్తు పదార్థాలు బానిస అవుతున్న యువత ఏజెన్సీ ప్రాంతానికి కేంద్ర బిందువైన గుమ్మలక్ష్మీపురంలో ఖైని, గుట్కా అమ్మకాలు జోరందుకున్నాయి. ఏ షాపు వద్ద చూసిన వ్యాపారులు ఖైని గుట్క అమ్మకాలను బహిరంగానే అమ్ముతున్నారు. ఒడిస్సా ప్రాంతం రాయగడ, గుణుపూర్ రామన్నగూడ ప్రాంతాల నుంచి అక్రమంగా పెద్ద సంఖ్యలో ఖైని గుట్కాలు మత్తు పదార్థాలు తీసుకువచ్చి వ్యాపారులు ఇక్కడ అమ్మకం చేపడుతున్నారు. రోజుకు వేలాది రూపాయలు అమ్మకాలు చేపట్టి జోబులు నింపుకుంటున్నారు. చదువుకున్న యువత సైతం ఖైని గుట్కాలకు బానిసై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారు. గుట్కా అమ్మకాలు గత కొన్నేళ్లుగా పత్రికల్లో వార్తలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఖైని గుట్కాల అమ్మకం వ్యాపారులకు మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. గుమ్మలక్ష్మీపురం గ్రామాలతో పాటు మారుమూల గ్రామంలో సైతం ఖైని గుట్కాలు వ్యాపారులు అమ్మకాలు చేపడుతున్నారు. కొంత మంది బడా వ్యాపారులు గోదాముల్లో స్టాక్ నిల్వ ఉంచి మారుమూల గ్రామాలకు తరలించడం అలవాటుగా మారింది. ఇదంతా చూస్తున్న అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం కూడా కొసమెరుపు.

హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తికి ఘన సన్మానం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్ - 1273) తాను పదేళ్లుగా, కరోనా సమయంలో కూడా నిర్విరామంగా పేద ప్రజలను, వృద్ధులను, విద్యార్థులను ఆదుకుని సేవా కార్యక్రమాలు చేపడు తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా మార్నింగ్ స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా క్రిష్ణమూర్తిని దుస్సాలువా కప్పి, మెమెంటో అందజేసి అత్యంత ఘనంగా సన్మా నించారు. ఈ కార్య క్రమంలో మార్నింగ్ స్టార్ వాక ర్స్ క్లబ్ అధ్య క్షులు పి.సత్యన్నా రాయణ మాస్టర్, గౌర వాధ్యక్షులు ఎం.రవికుమార్, ఉపా ధ్యక్షులు వి.చిన్నా రావు, కార్యదర్శి ఆర్. ఉమ, కోశాధికారి శ్రీదర్, నోబుల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ జె.నారాయణస్వామి, మాజీ నోబుల్ వాకర్స్ క్లబ్ గవర్నర్ ఇండుపూరు గున్నేష్, అధ్యక్షులు ఆర్. సత్యన్నారాయణ (రిటైర్డ్ ఎస్సై) పార్వతీపురం పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై సెమినార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లా కేంద్రలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై సెమినార్ నిర్వహించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి ఎన్.మధుకర్ ఆదేశాలు పురస్కరించుకొని ఈ సమావేశము నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగినది. చర్చ వేదికకు ముఖ్య అతిథులుగా పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర గారు, మరియు రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి పూడి తిరుపతిగారు హాజరయ్యారు. శ్రీపూడి తిరుపతిరావు గారి ఆధ్వర్యంలో జరిగిన బడ్జెట్ చర్చ వేదికలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారు, ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో శ్రీ ప్రధాని మోడీ గారు మునుపెన్నడూ లేని అభివృద్ధి కార్యక్రమాల పట్ల దూర దృష్టితో బడ్జెట్ ను ప్రవేశపెట్టించారని శ్రీ మోడీ జీ గారిని ప్రశంసించారు.రాష్ట్రంలో, దేశములో తలసరి ఆదాయాలు పెరిగిందని అన్నారు.ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రంగాల వారికి పరిశ్రమల స్థాపనకు ఆర్థిక, వ్యవసాయ , రంగాల అభివృద్ధి కి బడ్జెట్ అనుకూలంగా ఉందని అన్నారు. భాస్కర్ విద్యాసంస్థల అధినేత సిహెచ్ భాస్కరరావు, బి ఎన్ బ రావు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకట నాయుడు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కె. తిరుపతి రావు బడ్జెట్ పై మాట్లాడారు. నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ, కృషివలన అమరావతి అభివృద్ధికి, రైల్వే లైన్ల అభివృద్ధికి, నూతన విమానాశ్రయాల, హైవేలు, సంక్షేమ పథకాలు కొనసాగింపు, ఆయుష్మాన్ భవ, పి. ఎం.ఆవాస్ యోజన కు, గ్రామీణ లింక్ రోడ్లు అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడ్జెట్లో చోటు కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఎస్. శ్రీనివాస రావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రమ్మ పాల్గొన్నారు.

లచ్చయ్యపేటలో గురువందనం కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వామి దయానంద సరస్వతి సేవాశ్ర మంలో ఆదివారం నాడు గురువందనం కార్యక్రమంతో పాటు వరసిద్ధి వినాయకపూజ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో పాటు దీంతో పాటు పూజ్యశ్రీ స్వామి దయానంద సరస్వతి 94వ జయంతి కార్యక్రమం కూడా నిర్వహించారు.ముఖ్య అత్యధిగా శ్రీశ్రీశ్రీ స్వామి స్థర్యానంద సరస్వతి (ప్రణవాశ్రమ పీఠాధిపతులు, గుడివాడ) పాల్గొని అమూల్యమైన ప్రసంగాన్ని చేశారు. వారి చేతుల మీదుగా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు కర్రి. సత్య నారాయణ, మమ్ముల విశ్వేశ్వరరావు, ఎవి.సత్యనారాయణ, కమిటీ సభ్యులు సాల. వెంకట అప్పారావు, పుల్లెల. శ్రీనివాసరావు, గోన ప్రసాదరావు, కొత్త రవికుమార్, ఆశ్రమం ఇంచార్జి మరియు మేనేజర్ నల్ల. సురేష్ తదితరులు పాల్గొన్నారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

స్వచ్ఛందంగా పూడిక తీయిస్తున్న గుమ్మిడిగెడ్డ రైతులు

విశాలాంధ్ర - కురుపాం : గుమ్మిడిగెడ్డ మెయిన్ కెనాల్‌కు పూడిక తీయకపోవడంతో రైతుల పొలాలకు సక్రంగా నీరు అందక ఆయకట్టు రైతులు అందరు ఆదివారం స్వచ్ఛందంగా పూడిక తీసే కార్యక్రమం పనులు ప్రారంభించారు. కురుపాం మండలం గుమ్మిడిగెడ్డ మినీ రిజర్వాయర్ నుండి జియ్యమ్మవలస మండలం కన్నపుదొర వలస గ్రామాల పొలాల వరకు సుమార్ మూడు వేల ఎకరాలకు నీరు అందించవలసి ఉండగా గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వం పూడిక తీసే కార్యక్రమం చేట్టకపోవడంతో నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది వర్షలు పడటంతో కొంత వరకు రైతులు ఏదో విధంగా పం టలు పండిచేవారు. ఈ ఏడాది సక్రంగా వర్షలు పడకపోవడంతో ఇప్పటి వరకు నీరు వదలక పోవడంతో రైత లు అధికారులకు కలిసిన ఫలితం లేకపోవడంతో పూతికవలస, సీతంపేట, కన్నపుదొరవలస తదితరులు గ్రామాలు రైతులు స్వచ్ఛందంగా డబ్బులు ఎత్తుకొని జేసీబీ తో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు బంటు వెంకటనాయుడు, మర్రపు శేషు, మర్రపు సింహాచలం, పి.శ్రీను, శెట్టి శ్రీనివాసరావు, సూర్యనాయణ, తదితర్లు పాల్గొన్నారు.

త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి

తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : వ్యాధులు దరి చేరకుండా ఉండాలంటే త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. పంచాయితీ పరిధిలోని గ్రామాలలో త్రాగునీటి ట్యాంకుల పరిశుభ్ర ప్రక్రియను శుక్రవారం ఆ పంచాయతీ సచివాలయ సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలతో కలిసి ఆయన త్రాగునీటి ట్యాంకులను బ్లీచింగ్తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రతి చోట నాచు పేరుకుపోయి వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులలో వర్షాల వలన త్రాగునీటి వనరులు కలుషితమైయే ప్రమాదం లేకపోలేదు అన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులే గాక ప్రజలు కూడా వ్యక్తిగతంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో పాటు, త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలన్నారు. ఇళ్ల వద్ద ఉన్న నీటి ట్యాంకులను సైతం ప్రతిరోజు శుభ్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరణ

విశాలాంధ్ర - సీతానగరం : కేరళరాష్ట్రం వాయనాడ్ జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు సహాయార్థం సీతానగరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. విరాళాలు రూ.5067/- లు మొత్తాన్ని సిపిఎం పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీకి అందజేసారు, జిల్లా కమిటీ సేకరించిన విరాళాలను కేరళ సీఎం సహాయ నిధికి అందజేయ నున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు రెడ్డి ఈశ్వరరావు, రెడ్డి లక్షుం నాయుడు, గవరవెంకటరమణ, వి.రామలక్ష్మి, బి.అప్పా రావు, ఆర్.రాము,చిహెచ్.కృష్ణ, పి.చిన్నారావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దీన్ని కేంద్రవిపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా మంత్రి శత్రు చర్ల విజయరామరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : మాజీ మంత్రి శత్రు చర్ల విజయరామరాజు పుట్టినరోజు సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండలంలో విజయరామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎంఎల్‌ఏ చేతుల మీదుగా పెదంకలం ఆసుపత్రి భవనం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పెదంకలం ప్రాదమిక ఆసుపత్రి ఆవరణలో నూతన భవన నిర్మాణానికి ఎంఎల్ఏ విజయ్ చంద్ర శంకుస్థాపన చేస్తారని సర్పంచ్ బలగ శ్రీనివాసరావు తెలిపారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కూడా ఎంఎల్ఏ పాల్గొంటారని చెప్పారు.రెండు కార్యక్రమాల్లో మండలంలోని టీడీపీ, జనసేన, టీడీపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

100, 200 మీటర్ల రన్నింగ్ పోటీల్లో రెండు బంగారు పతకాలు కైవసం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరు డిఏవీ పాఠశాల విద్యార్థి క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. సీలేరు డిఏవి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న అమీర్ బాషా విజయవాడలో నిర్వహించిన డిఏవీ పాఠశాలల క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గన్నాడు. ఇందులో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుల పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించాడు. పరుగుల పోటీల్లో బంగారు పతకాలను సాధించి పాఠశాలకు ఖ్యాతిని తీసుకొచ్చిన విద్యార్థి అమీర్ భాషాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జెన్‌కో అధికార్లు అభినందించారు.

ఎట్టకేలకు తగ్గుముఖం పట్టిన వర్షాలు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో 20 రోజుల తర్వాత వర్షం తగ్గుముఖం పట్టింది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో సీలేరులో గత 20 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తునే ఉన్నాయి. గత 20 రోజులుగా సీలేరులో సూర్యుడి జాడ కనిపించలేదు. దీంతో రోజువారీ కూలీలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే 20 రోజుల తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఒకింత ఊరట చెందారు.

గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తారా!

ఏపీటీఎఫ్ సూటిప్రశ్న

విశాలాంధ్ర - పార్వతీపురం : గత ప్రభుత్వము అనుసరించిన విధానాల వల్ల విద్యారంగంలో అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, వాటన్నింటినీ పరిష్కరించి విద్యారంగాన్ని గాడిలో పెడతామని ప్రకటించిన ఈప్రభుత్వం మళ్లీ అవే తప్పిదాలను కొనసాగించడాన్ని ఖండిస్తున్నట్టు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మహేష్, బాలకృష్ణ తెలిపారు. తీవ్రంగా నష్టం చేసిన 117 జీవో రద్దు చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఆప్రయత్నం చేయలేదన్నారు. సరి కదా ఇప్పుడు తాజాగా జరగనున్న పనిసర్దుబాటు ఆజీవో ప్రాప్తికి రాష్ట్రస్థాయిలో కమిషనరేట్ నుంచి జరపాలని నిర్ణయించడాన్ని ఏపీటీఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.గతంలో జరిపిన సర్దుబాటు వల్ల ఉపాధ్యాయులకు ఇబ్బందితలెత్తితే జిల్లాస్థాయి అధికారులు పరిష్కరించేవారనీ,ఇప్పుడు ఆఅవకాశం కూడా ఇవ్వకుండా కమిషనరేట్ నుంచి నిర్వహించడం సరైన విధానం కాదన్నారు. అంతేకాకుండా 10 మంది విద్యార్థులలోపు ఉన్నత పాఠశాలలను మూసివేసే ప్రయత్నంకూడా చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. ఇది విద్యారంగానికి, పాఠశాలల మనుగడకు తీవ్రహానిచేసే నిర్ణయమని ఏపీటీఎఫ్ భావిస్తుందన్నారు. తక్షణమే ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకొని అన్నిగ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు ఉండేవిధంగా, అవి సమర్థవంతంగా నిర్వహించే దానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ కోరుతుందన్నారు. విద్యాశాఖలో నెలనెలా ప్రమోషన్లు ఇచ్చే విధంగా ఆదేశాలు ఉన్నాయి,కానీ సంవత్సర కాలంగా ఈఉత్తర్వులు అమలు కావడంలేదన్నారు.వెంటనే ప్రమోషన్లు చేపట్టి అర్హత ఉన్న వారిని పైక్యాడర్లో నియమించడం జరిగితే పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరుతుందన్నారు.జనవరి 2024నుండి జూలై 2024 వరకు వేలమంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసి ఉన్నారనీ, ప్రస్తుతం అనేక ఉన్నత పాఠశాలలు ఇద్దరూ లేక ముగ్గురు ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయన్నారు. ఆపాఠశాలలోని విద్యార్థులకు న్యాయం జరగాలంటే వెంటనే ప్రమోషన్లు ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వము ఏర్పడి రెండునెలలు కావస్తున్నప్పటికీ ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయలేదన్నారు.క్షేత్రస్థాయిలో విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు మాల్రాపు మహేష్, ప్రధాన కార్యదర్శి నల్లా బాలకృష్ణ ఈప్రకటనలో కోరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయండి : నేషనల్ కౌన్సిల్ మెంబర్ ధూళి కేశవరావు

విశాలాంధ్ర - కురుపాం : భారతీయ జనతా పార్టీ కురుపాం నియోజక వర్గంలో బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ధూళి కేశవరావు కోరారు. ఆదివారం మండలం నీలకంఠాపురం లో మండల బిజెపి కార్యవర్గం సమావేశం మండల కన్వీనర్ ఊయక ఆనంద రావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతి కౌన్సిల్ సభ్యులు నడుకూరు దూలి కేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించ వలసిందిగా కోరారు త్వరలో పార్టీ చేపట్టబోయే సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సభ్యత్వాలు చేయవలసిందిగా కోరారు రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు మరియు రాజధాని అమరావతి నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తుందని రాష్ట్ర అవసరాలకు తగినంత ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ బలంకి కొత్తకోట సతీష్ నారాయణపురం శ్రీనివాసరావు శివ బిడ్డిక చిన్నారావు ఉయాక రవి కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రి వరండాలో నిస్సహాయ స్థితిలో రోగులు

విశాలాంధ్ర - సీతంపేట : మండలం ఏరియా హాస్పిటల్ సిపిఎం బృందం ఆదివారం పరిశీలన చేసింది. హాస్పిటల్ హల్ బయట, వరండాలో పేసెంట్స్ ను పెట్టి వైద్యం చేయడం బాధాకరం అని సిపిఎం నాయకులు ఎం. తిరుపతిరావు, పి. సాంబయ్య, జె. శ్రీరాములు, ఏ. భాస్కర్ రావు అన్నారు. జిల్లా వైద్య అధికారులు పట్టించు కోకపోవడంతో ఎక్కువ మంది గిరిజనులు అప్పులు చేసి తమ ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రైవేట్ వైద్యం కొరకు వెళ్ళ వలసి వస్తుంది అన్నారు. సీతంపేట హాస్పిటల్లో 60% మంది పెసెంట్స్ మలేరియా తో బాధపడుతున్నారు. జిల్లా మంత్రి హాస్పిటల్ పర్యటన చేసి, నిలిచిపోయన హాస్పిటల్ పనులు వెంటనే ప్రాంభమైయ్యే విధంగా కృషి చేయాలనీ డిమాండ్ చేసారు. హాస్పిటల్ లో రెగ్యులర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓను నియమించాలని, బ్లడ్ బ్యాంకు స్టోరేజ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయాలనీ సిపిఎం నాయకులు డిమాండ్ చేసారు.

నరకానికి నకళ్లుగా రైళ్లలో జనరల్ బోగీలు

విశాలాంధ్ర - బెలగాం : రైళ్లలో జనరల్ బోగీలు నరకానికి నకళ్లుగా మారాయి. కిక్కిరిసిన బోగీల్లో ఒకరిపై ఒకరు కూర్చుని, నిల్చుని ప్రయాణించడం సర్వ సాధారణంగా మారింది. వందల కిలోమీటర్ల దూరం నిలబడి ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. ఏసీ కోచ్లు, వందే భారత్ రైళ్లపై ఉన్న శ్రద్ధ సామాన్యులు ప్రయాణించే జనరల్ బోగీల పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పాసింజర్ రైళ్ల తగ్గింపు ఒకప్పుడు పేదల బండిగా ఉన్న రైళ్లు ఇప్పుడు వారికి అందని ద్రాక్షగా మారుతోంది. కేంద్రప్రభుత్వం ఎక్స్ ప్రెస్‌లు, సూపర్ ఫాస్ట్ లు, వందేభారత్ ప్రవేశ పెట్టాక పాసింజర్ రైళ్లను తగ్గించేయడమే కాకుండా ఎక్స్ ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను కూడా కాలక్రమేణా కుదిస్తూ వస్తోంది. ప్రయాణీకులకు సౌకర్యాలు పెంచుతున్నాం అంటూనే రైలు ప్రయాణాన్ని పేదలకు దూరం చేస్తోంది. ఈ మేరకు వామపక్ష నాయకులు నిరసనలు, ధర్నాలు, స్టేషన్లలో వినతిపత్రాలు అందిస్తున్నప్పటికీ ఫలితం శూన్యం.

ఉత్తరాంధ్ర రాజధాని ఎక్స్ ప్రెస్ రైలుకు కలగని మోక్షం

సాధారణ, మధ్యతరగతి ప్రయాణికులు జిల్లా నుంచి విజయవాడకు వెళ్లేందుకు వీలుగా ఉండే రాయగడ - గుంటూరు ఎక్స్ ప్రెస్ రైలు ఉత్తరాంధ్ర రాజధాని ఎక్స్ ప్రెస్ గా పేరుగాంచింది. ఈ రైలు మొదటి ప్యాసింజర్ సర్వీసుగా పేదల బండిగా ఉండిది. కరోనా తరువాత దీనిని ఎక్స్ ప్రెస్ సర్వీసుగా మార్చివేశారు. ప్రయాణికులందరికీ అందుబాటులో ఉండే ఈరైలు సర్వీసును గత కొన్ని నెలలుగా నిలిపివేశారు. జిల్లా నుంచి రాజమండ్రి, ఏలూరు విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాలకు పనుల కోసం కుటుంబాలతో వలస వెళ్లే ప్రయాణికులకు ఈ రైలు అందరికీ వెసులుబాటుగా ఉండేది. ఈ రైలు ఎప్పుడు ప్రారంభిస్తారా? అని ఈ ప్రాంత ప్రజలు వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ రైలు రద్దు కావడంతో యర్నాకుళం, అలెప్పీ- ధన్ బాద్, హటియా - యశ్వంత్ పూర్ వంటి ఇతర రైళ్లపై ఆధార పడుతున్నారు. ఫలితంగా ఆ సర్వీసు రైళ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి.

ఉద్యోగులు వ్యాపారులు, విద్యార్థులకు ఇబ్బందులే

విజయనగరం నుంచి బొబ్బిలి, పార్వతీపురం వరకు నిత్యం వందలాది మంది ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. విజయనగరం నుంచి రావాలంటే వీరికి ఉదయం వేళ కొరాపుట్ డిఎంయు, రాయపూర్ పాసింజర్ రైళ్లే దిక్కు. సాయంత్రం వేళ విధులు ముగించుకుని వెళ్లే సమయానికి ఒక్క రైలు కూడా అందుబాటులో లేదు. సాయంత్రం 6.గంటల సమయంలో యర్నాకుళం రైలు ఉన్నప్పటికీ దాని స్లీపర్, జనరల్ బోగీలను తగ్గించడంతో మొత్తం ప్రయాణికుల తాకిడంతా ఈ రైలు మీదే పడుతుంది. రిజర్వేషన్ బోగీలు సైతం ప్రయాణికులతో కిక్కిరిసిపోయి టాయ్‌లెట్స్ వద్ద కూర్చొని ప్రయాణం సాగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో రాయగడ - గుంటూరు ఎక్స్ ప్రెస్ రైలు సాయంత్రం 4.గంటల సమయంలో పార్వతీపురం వచ్చేది. పార్వతీపురం, బొబ్బిలి నుంచి వెళ్లే ఉద్యోగులకు ఇది ఉపయోగకరంగా ఉండేది. కొన్నినెలలుగా ఆ రైలు సర్వీసు నిలిపివేయడంతో సాధారణ ప్రయాణికులతో పాటు ఉద్యోగవర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.

కేవలం రెండే జనరల్ బోగీలు..

జిల్లా పరిధిలో ప్రధానంగా పార్వతీపురం, గుమడ, కూనేరు, జిమిడిపేట రైల్వేస్టేషన్ల మీదుగా వెళ్లే రైళ్లు అధికంగా ఉన్నాయి. 15 ఎక్స్ ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రతి రైలులో కేవలం రెండే రెండు జనరల్ బోగీలు ఉంటున్నాయి. ఏళ్ల తరబడి ఇదే దుస్థితి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైల్వే శాఖ జనరల్ బోగీలు పెంచడం లేదు. సాధారణ ప్రయాణికులు కనీసం నిలబడేందుకు కూడా ఆ బోగీల్లో స్థలం ఉండడం లేదు. తాగునీటి వసతి సరిగా ఉండదు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉంటున్నాయి.

కేంద్ర ప్రభుత్వం తీరు అన్యాయం :

సామాన్యులకు రైలు ప్రయాణాన్ని దూరం చేసేలా తీసుకుంటున్న నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. స్లీపర్ కోచ్, ఏసీ కోచ్ ధరలు అందని ద్రాక్షలా మారాయి. ప్లాట్ ఫారం పొడవు లేదని బోగీలను పెంచకపోవడం సరికాదు. దశాబ్దాల తరబడి రెండు జనరల్ బోగీలనే కొనసాగిస్తుండడం అన్యాయం.

కూరంగి మన్మధరావు,
జిల్లా కార్యదర్శి
సిపిఐ, పార్వతీపురం మన్యం జిల్లా.

జనరల్ బోగీలు పెంచాలి :

విజయవాడ నుంచి పార్వతీపురం ప్రయాణించాం. యశ్వంత్ పూర్-హటియా రైలుకు రిజర్వేషన్ చేయించుకున్నా సీటు కన్ఫర్మ్ కాకపోవపోవడంతో జనరల్ బోగీలో వచ్చాం. విపరీతమైన రద్దీ ఉంది. నిల్చోవడానికి కాళ్లు కింద పెట్టాలన్నా కుదర్లేదు. ఒంటి కాలిపైనే ప్రయాణించాం. జనరల్లో రెండే బోగీలు ఉండడంతో అవస్థలు పడ్డాం. బోగీలను పెంచాలి.

ఈ.వి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు,
అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

సమస్యలు పరిష్కరించాలి

ప్రతిరోజూ వ్యాపార కేంద్రం విజయనగరం నుంచి పార్వతీపురం ప్రయాణం చేస్తున్నాను. జనరల్ బోగీలో ప్రయాణం నరకంగా ఉంటోంది. అక్కడ విపరీతమైన రద్దీ ఉంటున్నప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఎలాగోలా ప్రయాణం చేస్తున్నా. మా అవస్థలు అన్నీ ఇన్నీ కావు. రైలు ప్రయాణమంటేనే భయమేస్తోంది.

రామరాజు, ప్రయాణికుడు.

35 మంది సీఐలను బదిలీ చేస్తూ డిఐజి ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర - పార్వతీపురం : విశాఖపట్నం డిఐజి పరిధిలో 35 మంది సీఐలను బదిలీ చేస్తూ విశాఖపట్నం డిఐజి శనివారంరాత్రి ఉత్తర్వులు విడుదల చేశారు.పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం గ్రామీణ సిఐ కవిటి రవికుమార్‌కు ఎస్.కోట సర్కిల్‌కు బదిలీ జరగగా, ఆయన స్థానంలో కళింగపట్నం మెరైన్లో పనిచేస్తున్న సిఐ ఎస్ గోవిందరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కొటియా సిఐగా పనిచేస్తున్న కింతల.నారాయణరావును బొబ్బిలి గ్రామీణ సిఐగా నియమించారు. చినమేరంగి సిఐగా పనిచేస్తున్న బొరవు మంగరాజును సోంపేట సర్కిల్ కు బదిలీ చేశారు. సాలూరు గ్రామీణ సీఐ గేదెల బాలకృష్ణను విశాఖపట్నం రేంజ్ కు బదిలీ చేశారు. ఏసీబీలో పనిచేస్తున్న పొన్నాన రామకృష్ణను సాలూరు గ్రామీణ సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆయా జిల్లాల పరిధిలో ఎస్పీలకు ఆదేశాలు జారీ చేస్తూ వారిని రిలీవ్ చేయాలని ఉత్తర్వులల్లో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా మరికొంతమంది సిఐలను కూడా ఒకటి,రెండురోజుల్లో బదిలీ చేయడంతో పాటు ఎస్సైలను కూడా బదిలి చేయడానికి రంగంసిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే ఈపోస్టింగ్లకు సంబంధించి సంబంధిత శాసనసభ్యులు లేఖలను కూడా ఆయా జిల్లాల ఎస్పీలద్వారా డిఐజికు సమర్పించినట్లు సమాచారం.